వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : పట్టణంలో అప్పన్నపేటకు చెందిన నీలాపు హరిప్రసాద్ ఈ నెల 19 నుండి తన భార్య ఆచూకీ లేదని దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై ఈ. చిన్నంనాయుడు తెలిపారు. హరిప్రసాద్ భార్య కీర్తి (30)లకు వివాహం తర్వాత బ్రతుకు తెరువు నిమిత్తం కలకత్తాలో ఎలక్ట్రికల్ పనులు చేసుకుంటున్నాడు. తన భార్య పిల్లలను అప్పన్న పేటలో తల్లి దండ్రుల వద్ద ఉంచగా, ఈనెల 19వ తేదీన తన భార్య స్కూలుకు వెళుతు న్నట్లు ఫోన్ చేసి చెప్పిన తర్వాత నుండి ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండడంతో కలకత్తా నుండి వచ్చి చుట్టుపక్కల గ్రామాల్లో వెతికి ఆమె ఆచూకీ లభించక పోలీసులను ఆశ్రయించాడు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించారు.

సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రజా ప్రభుత్వమని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బారు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీకాకుళం కార్పొరేషన్ లో 29 డివిజన్లకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో శనివారం ప్రజల నుంచి వినతల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ స్ఫూర్తితో నియోజకవర్గంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పద్దారని పేర్కొన్నారు. డబ్బులు చెల్లించిన ఇల్లు ఇచ్చే పరిస్థితి జగన్ ప్రభుత్వంలో ఉండేది కాదన్నారు. ఇచ్చిన ఇళ్లను కూడా పాడైన, మునిగిపోయే ప్రాంతాల్లో ఇవ్వడంతో ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారని వివరించారు. జగనన్న కాలనీలో సీసీ రోడ్లు, వీధిలైట్లు కూడా లేని పరిస్థితి నెలకొంది అని చెప్పారు. కూటమి ప్రభుత్వంతో సమస్యలు చెప్పుకుంటే పరిష్కారం అవుతుందని నమ్మకంతోనే ప్రజలు ఇంత పెద్ద ఎత్తున ప్రజా దర్బార్ కార్యక్రమానికి వస్తున్నారని వివరించారు. ప్రజా దర్బార్ కార్యక్రమం భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని చెప్పారు ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇల్లు కావాలని, కొళాయిలు, సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మించాలని కోరుతూ ప్రజల నుంచి పెద్ద ఎత్తున వింతలు అందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నేతలు, కమిషనర్ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సభ్యత్వం ఆత్మగౌరవానికి ప్రతీక : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : టీడీపీ సభ్యత్వం ఆత్మగౌరవానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని అరసవల్లిలో 25 26 డివిజన్ల పరిధిలో నియోజకవర్గం లో మొదటిసారిగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ శనివారం ప్రారంభించారు. ముందుగా అరసవల్లి రామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వానికి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీఆర్ ఆనాడే బీజం వేశారని తెలిపారు. అదే స్ఫూర్తితో, అన్నఆశయ సాధన కోసం అభివృద్ధి ప్రధాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు వెళ్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ప్రతి రెండేళ్లకు ఒకసారి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటోందని వివరించారు. గతంలో రూ. రెండు లక్షలు ఉన్న బీమా ప్రస్తుతం 5 లక్షలకు పెంచారని వివరించారు. పార్టీ సభ్యత్వం ద్వారా ఆర్థిక భరోసాకు, భవిష్యత్ భరోసా నారా లోకేష్ బాబు కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా ఎన్నో ఆర్థిక, విద్యా, ఆరోగ్య భరోసా కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని చెప్పారు. పార్టీ సభ్యత్వం కార్యక్రమంలో అన్ని వర్గాల వారు సభ్యత్వం తీసుకొని టీడీపీ మరింత బలోపేతం చేయడానికి, పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ముందు తీసుకెళ్లడానికి, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా సహకరించాలని కోరారు. అరసవల్లి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని చెప్పారు. రథసప్తమిని కూడా రాష్ట్ర పండుగ గుర్తించాలని సీఎం చంద్రబాబు నాయుడు ను కోవడం జరిగిందన్నారు. ఆయన వెంటనే పరిశీలించి రాష్ట్ర పండుగగా రథసప్తమిని గుర్తించేందుకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు సహకారంతో ఉత్సవాలు వెలువలు ఉన్నాయని వివరించారు. అరసవల్లిలో 50- 60 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాగరత్నం, టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, చిట్టి నాగభూషణం, డివిజన్ ఇన్‌చార్జ్ ఉంగటి రమణ, మైలపల్లి అర్జున్, తెలుగు నాగరత్నం, గొలివి దాము, కొయ్యన రామ్మోహన్, తెలుగు జగదీష్, గొలివి రమణ, జ్యోతి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీటెక్ చదువుతున్న నిరుపేద విద్యార్థి దండేపల్లి ఉదయ భాస్కర్ కు రూ.35వేలు విలువ చేసే ల్యాప్ టాప్ ను అందజేశారు.

బీఆర్ఏయూలో సీపీఎస్‌పై ముగిసిన ఆడిట్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పై గత ఐదు రోజులుగా నిర్వహిసున్న ఏజీ కార్యాలయం (విజయవాడ) చేసిన ఆడిట్ శనివారంతో ముగిసింది. ఎం. రమణమూర్తి, అర్జిత్ జైన్లు సభ్యులుగా గల కమిటీ ఈ ఆడిట్‌ను పూర్తిచేసింది. సీపీఎస్ అమల్లో భాగంగా ఇప్పటి వరకు వర్సిటీలో జరిగే అకడమిక్ పనులపై ఈ నెల 21వ తేదీ నుంచి సమాచారాన్ని సేకరించారు. అలాగే నేషనల్ ఫెన్షన్ స్కీమ్లో భాగంగా పెర్మనెంట్ రిటైర్మెంటు అకౌంట్ నెంబరు (ప్రాన్)కు సంబందించి సమాచారంతో పాటు జమ చేసిన నిధులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆడిట్ సభ్యులు వ్యక్తం చేసిన అభ్యంతరాలను, సూచనలను సరిదిద్దుతూ గతంలో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించి ఈ ఏడాది 31 తేదీ నాటికి పూర్తిస్థాయిలో ప్రాన్‌కు సంబంధించిన వివరాలు పొందుపర్చారు.

ఉపాధి పనులపై మ్యాప్లు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న ఉపాధి పనులపై మూడు రకాల మ్యాప్లు రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా ముద్దాడ గ్రామంలో సోషల్, సీజనల్, రీసోర్స్ మ్యాప్లను శనివారం తయారుచేశారు. ఈ మ్యాప్లను వేతనదార ణలతో వేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమలత, టెక్నికల్ అసిస్టెంట్ సీహెచ్ ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్. ఆశిరిపోలి యాదవ్, ధర్మారావు పాల్గొన్నారు.

రబీలో అపరాలు సాగుకు ప్రాధాన్యతనివ్వాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : రానున్న రబీ సీజన్‌లో అపరాల పంటల సాగుకు రైతులు ప్రాధాన్యతను ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి, త్రినాధస్వామి అన్నారు. శనివారం ఆయన మండలంలో సత్యవరం గ్రామంలో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రబీలో వేరుశెనగ, నువ్వులు, మినుము, పెసర విత్తనాల కోసం రైతులు వారి గ్రామ పరిధిలో వున్న రైతు సేవా కేంద్రాల్లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్, డా.సిహెచ్.ముకుందరావు, ఏఆర్ఎస్ రాగోలు శాస్త్రవేత్త, ఉదమ్‌బాబు, ఏపి సీడ్స్ డి.ఎం,బాలకృష్ణ, మండల వ్యవసాయాధికారి, కె.సునీత, రైతులు పాల్గొన్నారు.

10 కిలోల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : గంజాయి తరలుతున్న సమాచారంతో అప్రమత్తమైన పట్టణ పోలీసులు వలపన్ని నిందితున్ని పట్టుకున్నారు. స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో పశ్చిమబంగాకు చెందిన రైహన్ ఆలీని పది కిలోల గంజాయితోని పట్టణ ఎస్సై తన సిబ్బందితో కలిసి శనివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. చిన్నంనాయుడు, పట్టణ ఎస్సై ఈ.చిన్నంనాయుడుతో కలిసి నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో నిందితుడు ఒఢిశా నుండి కేరళకు గంజాయి తరలిస్తున్న క్రమంలో పట్టుబడినట్లు చెప్పారు. నిందితుడు కేరళలో తిరూర్ సమీపంలో భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్న క్రమంలో అక్కడికి చెందిన రాకీ (జలీల్) పరిచయమై, తనకు కావల్సిన గంజాయిని తెచ్చి ఇస్తే కిలోలకు పదివేలు చెల్లిస్తానని చెప్పడంతో రైహన్ ఆలీ ఒఢిశాలో తన స్నేహితుని ద్వారా పరిచమైన రాహుల్‌ను సంప్రదించి కిలో గంజాయిని 4 వేలకు కొనుగోలు చేసి కేరళ తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. నిందితుని వద్ద నుండి నిషేదిత గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

స్వచ్ఛ్ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఏపీ. స్వచ్ఛ్ ఆంధ్ర క్లాప్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో శనివారం శ్రీకాకుళం నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వారి సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టీ. తిరుపతిరావు మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కళ్యాణి. అప్పలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్లాప్ డ్రైవర్లు అందరికీ నూతన టెక్నికల్ వేజెస్ బోర్డు నిర్ణయించిన మేరకు క్లాప్ డ్రైవర్లకు నైపుణ్యత కూడినటువంటి హైస్కూల్ వేతనాలు చెల్లించాలని, ప్రతి నెల 10వ తారీకు లోగా జీతాలు ఇవ్వాలని యూనిఫామ్, కాస్మెటిక్స్ ఇవ్వాలని, వారాంతపు సెలవు పండుగ సెలవులు అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ లో ఉన్న సాంకేతిక లోపాలు సరిచేసి వారి ఖాతాలో డబ్బు జమ చేయాలని, సాయి పావని ఏజెన్సీ కాంట్రాక్టర్ వచ్చి యూనియన్ నాయకులతో చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె. వేణుగోపాల్, క్లాప్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు బలగ. తేజ, కమిటీ సభ్యులు శశి, గణేష్, రాజు, సూపర్వైజర్ సంఘ అధ్యక్షుడు ముద్దాడ. రామారావు, మున్సిపల్ యూనియన్ నాయకులు జె. గురుమూర్తి, ఎన్. పార్థసారథి, ఆర్. గణేష్, అర్జీ.పెద్ద మని, రామచంద్ర పి.సురేష్, అర్జీ,గణేష్, సోగ్గాడు, తారక, సోషల్ మీడియా ప్రతినిధి అరుగుల. రమణ, తంగి. నారాయణ రావు, వై.కోటి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : కార్యకర్తలకు, నాయకులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా వుంటుందని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం ఆయన స్థానిక హడ్కో కాలనీలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు, నాయకులకు ఒక ధైర్యం, ఒక భరోసా వుంటుందని, కార్యకర్తల కుటుంబసభ్యుల సంక్షేమానికి పార్టీ కట్టుబడి వుంటుందని తెలిపారు. ఒక వంద రూపాయలతో పార్టీ సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద భీమాతో పాటు విద్య, వైద్యం, ఉపాధి సాయం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం కార్యదర్శి, జామి వెంకటరావు, ఎమ్మెల్యే, రమణమూర్తి ఆదేశాల మేరకు ఒక లక్ష రూపాయల సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపిలో శాశ్వత సభ్యత్వం తీసుకోవటం గర్వంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా ఇంఛార్జ్, బగ్గు అర్చన, కరగాం సర్పంచ్, పంగ బావాజీ నాయుడు, నరసన్నపేట మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, వార్డు మెంబర్, బతకల సంతోషి, టిడిపి నాయకులు, దంత త్రినాధరావు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, ఖైరి భాస్కరరావు, మెండ రాంబాబు, కత్తిరి వెంకటరమణ, శిమ్మ చంద్రశేఖర్, బెవర రాము, పూతి రమణ, బలగ భారతి, పుచ్చల కల్పన, బలగ ప్రహర్షకుమార్, బతకల గోపి పాల్గొన్నారు.

ఉపాధి నిధులతో సదుపాయాల కల్పన : డ్వామా పీడీ బి.సుధాకర్ రావు

విశాలాంధ్ర - రణస్థలం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిద్రతో గ్రామాల్లో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు వెచ్చించనున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి సుధాకర్ రావు అన్నారు. శనివారం మండలం లో రణస్థలం పంచాయతీ పిట్టపాలెం, వేల్పురాయి, గ్రామాల్లో జరుగుతున్న సిమెంట్ కాంక్రీట్ కాలువ పనులతో పాటు చిన్న లంకపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో జరుగుతున్న సిమెంట్ రహదారి మెటీరియల్ కాంపోనెంట్ పనులను పీడీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు కాలువలు ఇతర మెటీరియల్ కాంపోనెంట్ పనులను చేపట్టడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందుతాయని, ఇందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. ఏపిఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకాన్ని పునఃప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం, టెక్కలపాడు ఎత్తిపోతల పథకాన్ని స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి శనివారం పునఃప్రారంభించారు. గత కొద్దిరోజులు క్రితం ట్రాన్స్ఫార్మర్ దొంగలు ఎత్తుకెళ్లారని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేసి 6 లక్షల 50 రూపాయలతో కొత్త ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించి, ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా రైతులు సంతోషంగా వ్యక్తపరిచారు. తదుపరి కార్యక్రమాన్ని అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు వెలమల చంద్ర భూషణ్ ఖైరి భాస్కరరావు, సర్పంచ్లు దుంగ స్వామిబాబు, బగ్గు గోవిందరావు కింజరాపు సత్యం, గుండ మన్మధరావు పిరియా వెంకట్రావు, తాన్ని అసిరినాయుడు మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులపై టీడీపీ నాయకులు దాడి

విశాలాంధ్ర - పలాస : నృత్యం చేయనందుకు కళాకారులపై టీడీపీ నాయకులు దాడి చేసిన సంఘటన పలాసలో వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తాళభద్ర గ్రామంలో తల్లి, కూతుళ్లపై శుక్రవారం రాత్రి నలుగురు టీడీపీ యువకులు చితకబాదిన దారుణ ఘటన చోటు చేసుకుంది. వజ్రపుకొత్తూరు మండలం రాజాం గ్రామంలో నందన్న సంబరాలు సందర్భంగా ఈవెంట్స్‌లో పాల్గొని తిరుగు పయనమైన తల్లి కూతుళ్లతో పాటు వారి బంధువులపై పలాస మండలం బొడ్డపాడుకు చెందిన జెస్సీ ఈవెంట్ ఆర్గనైజర్ ఢిల్లీరావుతో పాటు మరో ముగ్గురు యువకులు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తాళభద్ర ఎల్.సి రైల్వే గేటు దగ్గర దారి కాచి దాడి చేశారు. దీంతో బాధితులు 100కు సమాచారం అందించడంతో పోలీసులు రాకతో నలుగురు పరారయ్యారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ పోలీసులు తెలిపారు.

టీడీపీ అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర - మందస : టీడీపీ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం వేగవంతంగా చేయాలని మందస టీడీపీ మండల అధ్యక్షులు బావన దుర్యోదన అన్నారు. శనివారం మందస టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి, టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మందస మండలంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా చేయాలని అన్నారు. సమావేశంలో జి.కె.నాయుడు, రట్టి లింగరాజు, తమరి భాస్కరరావు, లబ్బ రుద్రయ్య, రాజాన మహేష్, గార కృష్ణారావు, గువ్వాడ లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

అవినీతిపై యువత ఉక్కుపాదం మోపాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : రోజు రోజుకి ప్రతీ రంగంలో చాప క్రింద నీరులా ఎక్కువవుతున్న అవినీతిపై నేటి యువత ఉక్కు పాదం మోపాలని పోలీస్ హెడ్ కానిస్టేబుల్, వై.దాలినాయుడు అన్నారు. శనివారం స్థానిక ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు, క్రీడలు మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర, శ్రీకాకుళం, మూలపేట వివేకానంద యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో రవిజిలెన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన, హెడ్ కానిస్టేబుల్, దాలినాయుడు, విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అవినీతిని అరికట్టే విషయంలో ప్రతీ ఒక్కరూ కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతీ రంగంలో వ్రేళ్ళు విస్తరించుకుంటున్న అవినీతి మహమ్మారిని పూర్తి స్థాయిలో తొలగించే సత్తా నేటి యువతకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు, ఏవో, జి.వి.జగన్నాథరావు, ఎన్ఎస్ఎస్, పివో, ఎం.మోహనరావు, ఎన్.వై.వి, జి.వెంకటరమణ, మూలపేట వివేకానంద యువజన సేవా సంఘం అధ్యక్షులు, గుజ్జల ఉమామహేశ్వరరావు, కార్యదర్శి, శాంతి స్వరూప్, కళింగపట్నం రాము, ఎన్.వై.కె యువతి, యువకులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులను త్వరిత గతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్ : జిల్లా వెంబడి ప్రవహిస్తున్న ప్రధాన నదులైన నాగావళి, వంశధార నదుల అనుసంధానం జూన్ 2025 నాటికి పూర్తిచేసేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. పలు ప్రాజెక్టుల ముఖ్య అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో శనివారం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నదుల అనుసంధానానికి సంబంధించి ఇప్పటికే 106 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 75 శాతం పనులు పూర్తి చేసినట్లు వివరించారు. కొద్దిపాటి భూసేకరణ సమస్యలు పూర్తిగా పరిష్కరించి గడువులోగా ప్రాజెక్టు పూర్తికి కృషి చేస్తామని అన్నారు. జిల్లాకు జీవనాడి, వ్యవసాయ రంగానికి ప్రధాన ఆయువు పట్టు అయిన బి.ఆర్.ఆర్.వంశధార ప్రాజెక్టు స్థితి గతులపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా మాట్లాడారు. ఒడిశాతో నేరడి వివాదాన్ని, సైడ్ వియ్యర్ పనితీరు, సింగిడి, పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ల గురించి అడిగి తెలుసుకున్నారు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లకు గేట్లు అమర్చే పక్రియ ఇంకా మిగిలి ఉందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. హిరమండలం ప్రధాన రిజర్వాయర్ డెడ్ స్టోరేజ్ పై పలు ప్రశ్నలు అడిగారు. రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తి అయినట్లు, ప్యాకేజీ 87, 88 పనులను, కాలువల పరిస్థితిని ప్రాజెక్ట్ ఎస్ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టేజ్ 2 ఆఫ్ ఫేస్ 2 పనులు, ఫ్లడ్ ఫ్లో కెనాల్ తదితర అంశాలపై చర్చి సాగింది. కోర్టు కేసులు, భూసేకరణ వివాదాలు, పెండింగ్ బిల్లులు తదితర అంశాలపై సమగ్ర నివేదికను రూపొందించాలని సూచించారు. అలాగే హిరమండలం ప్రధాన రిజర్వాయర్ కోసం గొట్టా బ్యారేజ్ ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే ఏడాది నీటిని పంపుల ద్వారా రిజర్వాయర్ కి తరలించి 19 టిఎంసి ల నీటిని నిల్వ ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇదే ప్రోజెక్టు ఆధారంగా ఉద్దానంలో 700 గ్రామాలకు మంచి నీటి పథకం పనిచేస్తున్న వివరాలు తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ నకు సంబంధించిన తాజా పనులు, నేరడి బ్యారేజ్, వంశధార ట్రిబ్యునల్, స్టేజ్-2 ఆఫ్ ఫేస్-2 లను గురించి, రేగులపాడు వద్ద నిర్మాణంలో ఉన్న ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనుల ప్రగతిపై అడిగారు. 24,600 ఆయకట్టుకి సంబంధించిన పనులు 40 శాతం పూర్తి చేసినట్లు, అలాగే పలాస మెలియాపుట్టి రోడ్డు 3.6 కిలోమీటర్ల మేర వేయాల్సిన ఈ సమావేశంలో శ్రీకాకుళం, టెక్కలి ఆర్డిఓలు సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, బిఆర్‌ఆర్ వంశధార ప్రాజెక్టు ఎస్ఈ స్వర్ణ కుమార్, ఈఈ శేఖర్, హిరమండలం రిజర్వాయర్ డిఈ రమణ తదితర అధికారులు హాజరయ్యారు.

కూటమి ప్రభుత్వం చేస్తున్నది డైవర్షన్ పాలిటిక్స్

- ఒక సిక్స్ కూడా కొట్టలేకపోయిన కూటమి - కూటమిపాలనలో అటకెక్కిన సంక్షేమం

- రాష్ట్రంలో శాంతి భద్రతలు సరిగా లేవు - వైసీపీ ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటి : రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ ను చంద్రబాబు అండ్ కంపెనీ చేసదుతోందని స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఆయన స్థానిక విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అమలు తీరు సక్రమంగా లేదని, రోజుకు ఒక ప్రాంతంలో అఘాయిత్యాలు జరుగుతున్నట్టు పత్రికల్లో వార్తలు వస్తున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలు వియోగం, వ్యాపారం ఈ ప్రభుత్వంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా చలామణి అవుతోందని ఆయన అన్నారు. డయేరియాతో ఒక విజయనగరంలోనే 13 మంది చనిపోయారని, ప్రజల ప్రాణాల సంరక్షణ ప్రభుత్వాల బాధ్యత అని ఎమ్మెల్సీ రామారావు తెలిపారు. ఎంతో బాధ్యతతో పరిపాలన చేయాల్సిన ముఖ్యమంత్రి రాజకీయ ప్రతీకార చర్యలతో, డైవర్షన్ రాజకీయాలు చేపడుతున్నారని ఎద్దేవ చేశారు. ఒకసారి తిరుపతి లడ్డు అపవిత్రం అయిందని, మరోసారి జగన్ కుటుంబ వ్యవహారాలు, ఇంకోసారి రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి పైన, ఇలా కాలక్షేపం చేస్తూ కూటమి ప్రభుత్వం కాలం వెళ్లతీస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఎంతో సంక్షేమాన్ని అందిస్తే, సూపర్ సిక్స్ అనే మోసపూరిత హామీ ఇచ్చి ఇంకా అంతకంటే ఎక్కువ ఇస్తామని ప్రజలను మభ్యపెట్టి ఆ హామీలను గాలికి వదిలేసారని విమర్శించారు. ఏడాదికి మూడు వేల కోట్లు భారంతో గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసేదానికి ఆరు మాసాల సమయం తీసు కుంటున్నారని అన్నారు. ఆరు మాసాలుగా సంక్షేమ ఫలాలు అందుకోలేక బీద ప్రజలు అవస్థలు పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. జగనన్న అధికారం కోల్పోయాక తమకు ఇటువంటి పరిస్థితి వచ్చిందని గత పాలన ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. సందర్భం వచ్చేటప్పుడు ఈ వ్యతిరేకతను ప్రజలు చూపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జలుమూరు : పాతపట్నం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డా. కణితి రాముని అధ్యక్షతన శనివారం జరిగిన ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులు సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ తన కళాశాల రోజులను విద్యార్థులను పంచుకున్నారు. ఏవిషయంలోనైనా విద్యార్థులకు ఏదైనా ఇబ్బంది కలిగితే తనకు తెలియజేయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె చక్రవతి, హనుమంత్ రావు నాయక్ టి రమేష్ డి బాబురావు, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సభ నడిపే తీరు ఇదేనా : తొగరాం సర్పంచ్ వాణీ సీతారాం

మండల సమావేశంలో వైకాపా సభ్యులు వాకౌట్

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలంలోని పలు గ్రామాల్లో వైకాపా సర్పంచ్‌లను, ఎంపీటీసీలను కూటమి ప్రభుత్వం విస్మరిస్తుందని తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణి ఆరోపించారు. శనివారం ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముందుగా ఏవో మెట్ట మోహన్‌రావు రైతులకు అందిస్తున్న పథకాలను వివరిస్తున్న సమయంలో తొగరం సర్పంచ్ తమ్మినేని వాణి కల్పించుకొని మా గ్రామంలో ఒక్క రైతు కూడా ఎరువులు, విత్తనాలు అందించలేదని గత వైకాపా ప్రభుత్వంలో రైతులందరికీ ఆర్.బి.కే ల ద్వారా సరఫరా చేయటం జరిగిందని కనీసం ఎరువులు కూడా అందించ లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఇప్పుడున్న ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సభ్యులు మాత్రమే మండల సమావేశంలో ఉండాలని మిగతా ఇతర నాయకులు ఎవరు సమావేశంలో ఉండరాదని, అసలు ఈ సమావేశానికి ఇతరులు ఎందుకు వచ్చారని, ఇదేనా సభ నిర్వహించే తీరు అని ఎంపీడీవో ను నిల దీశారు. సభ్యులు కాని వారిని బయటకు పంపించాలని కోరారు. ఎంపీడీవో రోణంకి వెంకట్రావు స్పందించక పోవడంతో వెంటనే వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశం నుండి బయటకు వచ్చేశారు. ఒకానొక సందర్భంలో ఇరువురు పార్టీలు వారు బాహిబాహి కి దిగడంతో సమావేశంలో ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణితో పాటు వైకాపా ఎంపీటీసీలు, సర్పంచులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తమ్మినేని వాణిశ్రీ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో సర్పంచులకు, ఎంపీటీసీలకు గౌరవం ఉండేదని నేడు కూటమి ప్రభుత్వంలో ఎంపీటీసీలకు సర్పంచులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. వైసిపి సర్పంచు లకు తెలియకుండా అభివృద్ధి పనులను ఏ విధంగా చేపడతారని నిలదీశారు. వైసిపి బొమ్మ మీద గెలిచిన ఎంపీపీ కూడా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం ఎంతవ రకు సమంజసమని ప్రశ్నించారు. వైసీపీ సర్పంచులకు, ఎంపీటీసీలకు గౌరవం ఇవ్వని ఎంపిడిఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం పాత్ర వేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చిరంజీవి నాగ్, తాండ్ర లక్ష్మి, మానుకొండ ధనలక్ష్మి, చల్లా సింహా చలం, సైలాడ దాసు నాయుడు, మానుకొండ వెంకటరమణ, కూటికుప్పల ఉషారాణి, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీకాకుళం
పేజి : 2
ఆదివారం 27, అక్టోబరు 2024

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జలుమూరు: పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈరోజు ఉదయం పాతపట్నం పంచాయతీ ఆఫీస్ నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త వంద రూపాయలు చెల్లించి సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటే 5 లక్షల రూపాయల వరకు వారికి జీవిత బీమా ఉంటుందన్నారు. ఎవరైతే పార్టీ కోసం కష్టపడతారు వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యకర్తకు పట్టం కట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈరోజు నుంచి 2 నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకొని పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

31న విజయవాడలో సాయిబాబా సంస్మరణ సభ

విశాలాంధ్ర-పలాస: విజయవాడలో ఈ నెల 31న అమరుడు సాయిబాబా సంస్మరణ సభ జరుగుతుందని ఈ సభను విజయవంతం చేయాలని, దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా అధ్యక్షులు జామన వెంకట్రావు, జిల్లా పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిరి దానేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా సంస్మరణ సభతో పాటు ఆపరేషన్ ఆపరేషన్ కగార్ వ్యతిరేకంగా దండకారణ్యంలో,పాలస్తీనాలో ఏమి జరుగుతుంది... యుద్ధాలకు కారణాలు ఎక్కడ ఉన్నాయనే... అంశాల పైన చర్చ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న వివిధ సంఘాలు రెండు రాష్ట్రాల్లో ఉన్న ప్రజాస్వామికవాదులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. జి ఎన్ సాయి బాబా ఉద్యమ ప్రయాణం దేశ వ్యాప్తంగా పౌర ప్రజాస్వామిక హక్కుల కోసం ఆయన ప్రస్థానాన్ని ఆయన సహచరులు సభలో మాట్లాడుతారన్నారు. ఈ సభ కు రెండు రాష్ట్రాల నుంచి ప్రజల హాజరవుతారని, శ్రీకాకుళం జిల్లాలో ఉన్న వివిధ ప్రజా సంఘాలు దళిత ఆదివాసి మైనారిటీ ప్రజలు సంఘాలు హాజరుకావాలని జిల్లా కమిటీ కోరుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు జామన వెంకటరావు అధ్యక్షత వహించిన సమావేశంలో రాష్ట్ర నాయకులు వీరస్వామి పౌర హక్కుల సంఘం నుండి కార్యదర్శి పిండి వెంకట్రావు అధ్యక్షులు పత్తిరి ధానేష్ ఢిల్లీ రావు వైకుంఠ రావు లక్ష్మణ్ నాగమణి గంగయ్య సూరి తదితరులు పాల్గొన్నారు.

ఇకపై ఇరుముడితో విమాన ప్రయాణం

- అయ్యప్ప భక్తుల కోసం నిబంధనలు సడలించిన పౌర విమానయాన శాఖ
- సద్వినియోగం చేసుకోవాలని సూచించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఏటా ఎన్నో కఠిన నియమ, నిష్టల మధ్య అయ్యప్ప దీక్షలు చేపట్టే లక్షలాది మంది భక్తులకు కేంద్ర పౌర విమానయాన శాఖ శుభవార్త తెలిపింది. ఎంతో పవిత్రంగా భావించే పవిత్ర ఇరుముడితో నేరుగా విమాన క్యాబిన్ లోనే ప్రయాణం చేయవచ్చని వెల్లడించింది. భక్తుల వినతులను దృష్టిలో పెట్టుకుని నిబంధనలు సడలించామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. దీనికి అనుగుణంగా బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ డీజీ ఉత్తర్వులు వెల్లడించినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీడియో సందేశం శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భద్రతా కారణాల రీత్యా విమానాల్లోకి కొబ్బరికాయతో కూడిన ఇరుముడిని ఇన్నాళ్లు అనుమతించడం లేదన్నారు. దీంతో అంతా రైళ్లు, బస్సులు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు.

మకర జ్యోతి వరకు అవకాశం... మండల దీక్ష చేపట్టే అయ్యప్ప భక్తులకు ఇరుముడి ఎంతో ప్రత్యేకమైనది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఇన్నాళ్లు లక్షలాది మంది భక్తులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. తాజా ఉత్తర్వులతో ఎయిర్ పోర్ట్ సిబ్బంది స్కానింగ్ చేసిన తరువాత.. ఇరుముడితో నేరుగా విమాన క్యాబిన్ లోనే ప్రయాణం చేయవచ్చని తెలిపారు. వెంటనే అమల్లోకి వచ్చే ఈ సౌలభ్యం.. మకర జ్యోతి దర్శనం ముగిసి, జనవరి 20 వరకు భక్తులకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. అయ్యప్ప భక్తులంతా దీనిని గమనించి, తనిఖీ సమయంలో సిబ్బందికి సహకరించాలని కోరారు.

పోలీస్ సిబ్బందికి మెగా ఉచిత వైద్య శిబిరం

- స్వచ్ఛందంగా రక్తదానం చేసే వారికి ప్రత్యేక ఆహ్వానం... జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లాలో జరుగుతున్న అమరవీరుల స్మారక ఉత్సవాలలో భాగంగా అక్టోబర్ 28వ తేదీన సోమవారం జిల్లా కేంద్రంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఉదయం 9.00 గంటలకు పోలీస్ సిబ్బంది,కుటుంబ సభ్యులకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందులో భాగంగా అదే రోజు బ్లడ్ డొనేషన్ క్యాంప్ కూడా నిర్వహిస్తున్నామని, శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు ఎవరైనా రక్తదానం స్వచ్ఛందంగా చేసేందుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, బ్లడ్ డొనేషన్ క్యాంప్, అదేవిధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో పోలీస్ సిబ్బందికి సాధారణ వైద్య పరీక్షలు తోపాటు కార్డియాలజీ, ఇతర ముఖ్యమైన పరీక్షలు చేయిస్తారని తెలిపారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పోలీస్ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని అదే విధంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసే ప్రజలకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరము, బ్లడ్ డొనేషన్ క్యాంపు టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో ఈనెల 29వ తారీఖున, కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో 30 తారీఖున నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ప్రజల నమ్మకాన్ని నెరవేర్చేది టిడిపి

సభ్యత్వ నమోదులో ఎమ్మెల్యే సతీమణి

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రజలు పార్టీ పైన నాయకుల పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నెరవేర్చేదే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని ఎమ్మెల్యే సతీమణి మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు శనివారం పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమో దు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులని తయారుచేసే విద్యాలయం అని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీకి అంకి తమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తను సొంత కుటుంబ సభ్యులు గా అధినాయకుడు చంద్రబాబు నాయుడు చూసు కుంటున్నారని వివరించారు. ప్రమా దవశాత్తు కార్యకర్తలు మరణిస్తే మట్టికొచ్చిన కింద పదివేలు ప్రమాద బీమా ఐదు లక్షలు రూపాయలు అందించే ఏకైక పార్టీ అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు వచ్చింది అంటే అది స్వర్గీయ ఎన్టీఆర్ వలనే అని తెలిపారు. పట్టణంలో మొదటిగా తమ్మి నేని గీత, విద్యాసాగర్, కూన వెంకట రాజ్య లక్ష్మి, బోర గోవిందరావు, బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, తంగి గురయ్య, నాగళ్ళ మురళీధర్ యాదవ్ తదితరులు సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు. ఆన్లైన్లో కూడా సభ్య త్వ నమోదు చేసుకునే వెసులుబాటును టిడిపి ప్రత్యేక యాప్ ద్వారా కల్పించింద న్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-టెక్కలి: ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల శ్రీకాకుళంలో ఉదయం 9గంటలకు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వర రావు తెలియజేశారు. మండల స్థాయిలో విజేతలైన బృందాలు హాజరుకావాలని ఒక ప్రకటనలో కోరారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గత 34 ఏళ్ల నుంచి విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి, సృజనాత్మకత, తార్కిక ఆలోచన, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి చెకుముకి సైన్స్ సంబరాలను పాఠశాల, మండల, జిల్లా రాష్ట్ర స్థాయిలలో నాలుగంచెల విధానం ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లాలో 30 మండలలో 410 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి ఎనిమిది తొమ్మిది పది తరగతుల విద్యార్థులు 22,000 మంది విద్యార్థులు పాఠశాలస్థాయిలో పాల్గొని 8,9,10తరగతులలో ప్రథమ స్థానం లో నిలిచిన బృందాలు మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో పాల్గొన్నారు. మండల స్థాయిలో విజేతలైన 75 బృందాల నుండి 225 మంది విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో పాల్గొంటున్నారు. వీరిలో ప్రథమ, ద్వితీయ స్థానాల విజేతలు నవంబరు 9,10 తేదీలలో విశాఖపట్నంలో జరుగు రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలలో పాల్గొంటారని తెలియజేసారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరుగు చెకుముకి సైన్స్ సంబరాలకు ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ తిరుమల చైతన్య, అతిథులుగా మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కింతలి సూర్య చంద్రరావు, ఐతం ఇంజనీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ విష్ణుమూర్తి, ఉప విద్యాశాఖ అధికారులు ఆర్ విజయ కుమారి, పి.విలియం, రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ సిహెచ్ పురుషోత్తమనాయుడు, హనుమంతు సాయిరాం, పూర్వ విద్యాశాఖ అధికారి బలివాడ మల్లేశ్వరరావు, పూర్వ ఉప విద్యాశాఖ అధికారి కొత్తకోట అప్పారావు, ప్రముఖ పాత్రికేయులు నల్లి ధర్మారావు, సైన్స్ అధికారులు, వివిధ సబ్జెక్ట్ ఫో రమ్స్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, జన విజ్ఞాన వేదిక నాయకత్వం పాల్గొంటున్నారని తెలియజేశారు. హాజరైన వారికి మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ట్రాఫిక్ పై అవగాహన

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం నాలుగు రోడ్ల కూడలి పాలకొండ రోడ్డు వద్ద ఎస్.ఐ ఏం.ఏ అహమ్మద్ సిబ్బందితో కలసి శనివారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై అపరాధ రుసుమును విధించినట్లు ఏస్.ఐ తెలిపారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పట్ల అవగాహన కూడా కల్పించడం జరిగిందన్నారు.

గొర్రె, మేకల్లో నట్టల నివారణ చేపట్టాలి

విశాలాంధ్ర-మందస : పాడి రైతులు గొర్రెలు, మేకల్లో నట్టల నివారణపై శ్రద్ధ వహించాలని, లేకపోతే మేకలు, గొర్రెలు మృతి చెందే ప్రమాదముందని హరిపురం పశువైద్యాధికారులు దువ్వాడ శ్రీకాంత్, కిల్లి ఉమాభారతిలు అన్నారు. శనివారం నట్టల నివారణ మందులు ఉచితంగా అందించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ జీవాల్లో అంతర పరాన్న జీవులు సమస్య ఎక్కువగా ఉండడం వలన సరైన బరువు పెరగకపోవడం, రక్తహీనత, రోగనిరోధకశక్తి తగ్గడం వలన రకరకాల వ్యాధుల బారిన పడి చనిపోతున్నాయన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఉచితం అందిస్తున్న నట్టల నివారణ మందులను జీవాల పెంపకందారులు వినియోగించుకోవాలన్నారు.

మొక్కలతోనే పర్యవరణాన్ని పరిరక్షణ

విశాలాంధ్ర-మందస: మొక్కలు పెంచడంతోనే పర్యవరణాన్ని పరిరక్షించగలమని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. శనివారం బాహడపల్లి ఉన్నత పాఠశాలలో కదంబ, బాదం, చెర్రీ, ఉసిరి, కాము, తురాయితో పాటు వివిధ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుతువులు క్రమం తప్పి తుఫాన్లు, ప్రకృతి విలయాలకు దారి తీయడానికి పర్యావరణ సమతుల్యత లోపించడమే కారణమని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.కృష్ణ మూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, దీనబంధు, వసంతరావు, ప్రకాశరావులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మండలం లో జరుగుతున్న మెటీరియల్ కాంపోనెంట్ పనులను క్వాలిటీ కంట్రోల్ విభాగం అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే, రూరల్ మండలం కిష్టప్పపేట, సింగపురం సిసి రహదారులతో పాటు గోకులం షెడ్ పనులను క్వాలిటీ కంట్రోల్ విభాగం అధికారులు కే గోవిందరావు, మన్మధరావులు పరిశీలించారు. ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న ఈ పనులను నాణ్యతతో చేపట్టాలని, నాణ్యత లోపిస్తే సిబ్బందిపై రికవరీలకు సిఫార్సు చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్లు రత్నాకర్, రవి, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

ధృవీకరణ పత్రాలులేని ఎనిమిది ట్రాక్టర్లపై రూ.లక్ష అపరాధ రుసుము

యంవిఐ సంజీవరెడ్డి

విశాలాంధ్ర-జలుమూరు: మండలం చల్లవాని పేట జలుమూరు ప్రధాన రహదారిపై శనివారం టెక్కలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి సంజీవరెడ్డి పలు ట్రాక్టర్లను తనిఖీ నిర్వహించారు పర్మిట్ ఫిట్నెస్ ఇన్సూరెన్స్ టాక్స్ లేకుండా తిరుగుతున్న 8 వాహనాలను గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. 8 వాహనాలపై లక్ష పదివేల రూపాయలు అపరాధ రుసుం విధించినట్లు సంజీవరెడ్డి తెలిపారు. ఇటువంటి పత్రాలు లేనందున యజమానికి గాని డ్రైవర్ కైనా ఇబ్బందులు ఉంటాయని గుర్తించి పత్రాలన్నీ ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర-కవిటి : ఇటీవల స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో బ్యాడ్మింటన్ క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి నాగుల తరుణ్ కుమార్ బెహరా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్లికిపురం లో సోమవారం నుండి జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడానికి సిద్ధమైన విద్యార్థిని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటి హెచ్ఎం బెందాళం మల్లేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ తెప్పల మోహన్‌రావు అభినందించారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు గొద్దాయి ప్రకాష్ రావు, మోస దీనారావు ను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకిరావు, వాసుదేవరావు, కృష్ణశర్మ, నాయుడు, గిరిబాబు, కృష్ణారావు, లచ్చయ్య, రాధిక, అరుణకుమారి, జ్యోతికుమారి, పద్మిని తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉద్యమ అభ్యర్థిని గెలిపించుకుందాం

యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పిలుపు

విశాలాంధ్ర-జలుమూరు: పాతపట్నంలోని ఆల్ ఆంధ్ర రోడ్లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ అధ్యక్షతన పాతపట్నం మెలియాపుట్టి సారవకోట కొత్తూరు మండల యూటీఎఫ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయ సంక్షేమం కోసం, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక అభ్యున్నతి కోసం, శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం సాధారణ ఉపాధ్యాయుల గొంతుకగా ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థిగా యుటిఎఫ్ ఉద్యమ అభ్యర్థి 2025 మార్చి నెలలో జరిగే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయనున్నారని ఉత్తరాంధ్రలోని అధ్యాపకులు ఓట్లను ఫారం 19 ద్వారా నవంబరు 6వ తేదీ లోగా నమోదు చేసుకోవాలనిఉద్యమ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొండాల చక్రపతి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బోడ శ్రీను, జిల్లా నాయకులు బర్రి పురుషోత్తం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాతపట్నం హెడ్మాస్టర్ సనపల వైకుంఠరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాపు తెంబూరు హెడ్మాస్టర్ ఎస్. రామారావు, పాతపట్నం మెలియాపుట్టి సారవకోట కొత్తూరు యుటిఎఫ్ మండల నాయకులు పద్ద మోహనరావు, కవీశ్వరరావు, ఎల్ఎన్ కొల్లి, ఎం.శంకరరావు, మామిడి షణ్ముఖరావు, కె.విజయ్‌కుమార్, నూలు పార్వతి, విబి లక్ష్మీనారాయణ తదితరులు మాట్లాడారు.కలవల క్రాంతి కుమార్, బచ్చు మన్మధరావు, దుర్గారావు, కే అప్పారావు, నల్ల శ్రీనివాసరావు, ఎన్టీ రామారావు, ఏ రవి, పి రవీంద్ర, కే.లచ్చయ్య, ఏ.దాలయ్య,రత్న కుమార్, వెంకటరాజు, కె. తారకేశ్వరరావు, కేఎల్ నాయుడు, వరలక్ష్మీదేవి, జయమ్మ, మామిడి అరుణ, చంద్రరావు, జి.నారాయణరావు, ఎస్.రామారావు, శ్రీనివాసరావు, పి.కృష్ణా రావు, ఎం.శ్రీనివాస్, జగన్, అప్పన్న, వెంకటరావు, ధనుంజయ, తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమంగా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఉద్యమ అభ్యర్థిని గెలిపించుకుంటామని తెలిపారు.

డచ్ బిల్డింగ్ చుట్టూ ఉద్యానవనం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం:300 ఏళ్లనాటి పురాతన భవనం కలెక్టరేట్ వద్దనున్న డచ్ భవనం చుట్టూ ఆహ్లాదకరమైన ఉద్యానవనాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, తదితర అధికారులతో కలసి ఆయన డచ్ బంగ్లా వద్ద పర్యటనకు వచ్చారు. ఢిల్లీ గేట్ తరహాలో డచ్ భవన్ చుట్టూ ఆహ్లాదకరమైన ఉద్యానవనాన్ని గ్రీనరీని ఏర్పాటు చేయాలన్నారు. నాగావళి నది కనిపించే టట్లు, శ్రీకాకుళం నగర ప్రజానీకం సేద తీరేందుకు ఒక ఐకానిక్‌గా డచ్ ప్రాంగణాన్ని తీర్చిదిద్దా లన్నారు. రూ.100 కోట్లతో ప్రపంచ ప్రసిద్ధ దేవాలయం అరసవెల్లి సర్క్యూట్ ను త్వరలోనే అభివృద్ధి చేస్తున్నామన్నారు. అంతే విధంగా శ్రీకూర్మం సర్క్యూట్ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రఖ్యాత సంస్థలకు ఈ డిజైన్లను రూపొందించే పని అప్పగించాలని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే శ్రీకాకుళం జిల్లాలో సిక్కోలు సంబరాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఫుడ్ ఫెస్టివల్ కూడా ఏర్పాటు చేద్దామన్నారు. ముందుగా రెండు లేదా మూడు రోజుల పాటు ఏర్పాటు చేద్దామని, ప్రజల స్పందన చూసి ఫెస్టివల్ పొడిగింపు ఉంటుందని అన్నారు. జిల్లాలోగల టూరిజం సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని, పెద్దపాడు చెరువును అభివృద్ధి చేసేందుకు కూడా ప్రణాళిక రూపొందించామన్నారు.

దీపావళి సంబరాలు... రహదారులు, భవనాల గ్రౌండ్‌లో దీపావళి సంబరాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ కేంద్రమంత్రికి వివరించారు. ఆర్డీఓ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, పర్యాటక శాఖ అధికారి ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ఆదేశించి నట్లు తెలిపారు. ఈ పర్యటనలో ఆర్డీవో సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, పర్యాటక శాఖ అధికారి నారాయణరావు పాల్గొన్నారు.

పోలీసు ఆయుధాలు, పరికరాలపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: పోలీసులు విధి నిర్వహణలో భాగంగా నిత్యం ఉపయోగించి పోలీసు ఆయుధాలు, పరికరాలు, విధి విధానాలు పై విద్యార్థులుకు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అమరవీరుల స్మారక ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీకాకుళం నగరంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి పోలీసు ఆయుధాలు, పరికరాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, పోలీసు జాగిలాలు పనితీరు, పోలీసులు విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో ప్రతి దినం పోలీసు సిబ్బంది ఉపయోగించే సాంకేతికత పరికరాలు, అయాదాలు, వైర్లెస్ సెట్ కమ్యూనికేషన్, బాంబ్ డిస్పోజల్ సామాగ్రి, వివిధ రకాల ఆయుధాలు, పోలీసు జాగిలాలు పని తీరు, డ్రోన్స్ వినియోగం, బాడీవార్న్ కెమెరాలు, బ్రీత్ ఎనలైజర్స్, పేలుడు పదార్థాలు గుర్తింపు, సిగ్నల్స్, స్పీడ్ గన్, గ్యాస్ గన్, వివిధ రకాల ఆయుధాలు, ఇతర పరికాలు,నేర పరిశోధనలోను, బాంబ్లను గుర్తించడంలో పోలీసు డాగ్స్ పని తీరు, బాంబ్ డిస్పోజల్ పరికరాలు,ముఖ్యమైన చట్టాలపై జిల్లా ఎస్పీ అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్లో విద్యార్థులతో మాట్లాడుతూ స్టేషన్లో ఉన్న రిసెప్షన్ గది, విశ్రాంతి గది, కంప్యూటర్ గది, ప్రాపర్టీ, లాకప్ రూమ్ ల గురించి తెలియజేస్తూ నేరం జరిగిన వెంటనే ప్రథమ సమాచార నివేదిక నమోదు తదితర దర్యాప్తు ఇతర ముఖ్యమైన అంశాలపై విద్యార్థులకు జిల్లా ఎస్పీ తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో అక్టోబర్ 21 తేదీ నుంచి జిల్లాలో జరుగుతున్న అమరవీరుల స్మారక ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీకాకుళం పట్టణంలో రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆయుధాలు ప్రదర్శన నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు, విద్యార్థులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆయుధాలు, పోలీస్ పరికరాలు తిలకించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, మోసాలు అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు గురించి తెలియజేస్తూ వారి నుంచి సైబర్ నేరాలపై ఏవిధంగా అప్రమత్తంగా ఉండాలని కొన్ని అంశాలపై మాట్లాడడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అమరవీరుల స్మారక ఉత్సవాలులో భాగంగా జిల్లాలో శ్రీకాకుళం సబ్ డివిజన్ తోపాటు టెక్కలి, కాశీబుగ్గ సబ్ డివిజన్లో ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కొరకు ఉచిత వైద్య శిబిరాలు,బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట శ్రీకాకుళం సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ వివేకానంద ఏఆర్ డిఎస్పి శేషాద్రి, సిఐలు ఉమామహేశ్వరరావు, ఇమ్మానియేల్ రాజు, సూర్యారావు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తూరు : పోలిస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా కొత్తూరు మండలంలో ఉన్న స్కూల్ విద్యార్థులకు పోలీస్‌లు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీసుల పనితీరు, పరిపాలన, ఫిర్యాదులు, పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అని ఏస్ఐ అహమ్మద్ తెలిపారు.

పోగొట్టుకున్న 154 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : గత రెండు నెలల వ్యవధిలో జిల్లాల్లో పోగొట్టుకున్న 154 మొబైల్ ఫోన్లు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పత్రిక సమావేశం నిర్వహించి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎవరైతే వారి ఫోన్లను పోగొట్టుకున్నారో వాళ్ళు (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్, సీఈఐఆర్.జీవోవీ.ఇన్ అనే పబ్లిక్ వెబ్ సైట్ లో ఫోన్ ను తిరిగి పొందుటకు గాను బ్లాకింగ్ రిక్వెస్ట్ ను రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఇలా వచ్చిన ఫిర్యాదులు మేరకు గత రెండు నెలల వ్యవధిలో 154 ఫోన్ లు రికవరీ చేయడం జరిగిందన్నారు. వాటి యొక్క విలువ సుమారు మొత్తంగా 24 లక్షలు రూపాయలు ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు జిల్లాలో మొత్తంగా 618 ఫోన్లు 79లక్షలు రికవరీ చేసి బాధితులకు ఇవ్వడం జరిగినది అని పేర్కొన్నారు. మొబైల్స్ వాడే వారు తప్పనిసరిగా ఫోన్లుకు సెక్యూరిటీ లాక్ ఉపయోగించాలని, వ్యక్తిగత, విలువైన సమాచారాన్ని మొబైల్స్ లో ఉంచకుండా జాగ్రత్త వహించాలని ఎస్పీ సూచించారు. అతి తక్కువ కాలంలోనే పోగొట్టుకున్న ఫోన్లు రికవరీ చేసి తమకు అందచేయడంతో బాధితులు సంతోషం వ్యక్తపరచి, జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. పోగొట్టుకున్న దూర ప్రాంతాల్లో ఉన్న ఫోన్లుతో పాటు,అతి విలువైన మొబైల్ ఫోన్లు అతి తక్కువ కాలంలోనే చేదించడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ సెల్ సీఐ టి. శ్రీను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పత్రిక సమావేశంలో ఎస్బి సీఐ ఇమ్మానియల్ రాజు, సైబర్ సెల్ సీఐ టి. శ్రీను, సైబర్ సెల్ సిబ్బంది ఉన్నారు.

ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-టెక్కలి : ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పించడమే ప్రభుత్వం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ సందర్భంగా మేజర్ పంచాయతీలో స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయం సమీపంలో ఏడు నూతన ఆర్టీసీ బస్సులను జండా ఊపి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ నూతన బస్సు సర్వీసులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ బస్సులు శ్రీకాకుళం 1,2 డిపో చెందిన వివిధ రూట్లకు సర్వీస్లు అందిస్తాయన్నారు. టెక్కలి శ్రీకాకుళం అమలాపురం మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, టెక్కలి విశాఖ ఇచ్చాపురం మార్గంలో ఒక కొత్త ఎక్స్ప్రెస్, టెక్కలి విశాఖపట్నం ఇచ్చాపురం మార్గంలో ఒక కొత్త అద్దె ఎక్స్ప్రెస్, శ్రీకాకుళం విజయవాడ మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, శ్రీకాకుళం విజయనగరం మార్గంలో ఒక ఎక్స్ప్రెస్, శ్రీకాకుళం బత్తిలి మార్గంలో ఒక అద్దే పల్లె వెలుగు, శ్రీకాకుళం విశాఖపట్నం మార్గంలో ఒక అద్దె అల్ట్రా డీలక్స్ బస్సులు ఆయా రూట్లో ప్రజలకు సర్వీసులు అందిస్తాయని తెలిపారు. ఇందులో మూడు బస్సులు అద్దివని,నాలుగు బచ్చులు ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రజలు బస్సులు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు హరి వరప్రసాద్, ఆర్ఎం, శ్రీకాకుళం1,2 టెక్కలి డిపో మేనేజర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించారు. తొలిత సభ్యత్వ నమోదును సెల్‌ఫోన్లో చేసుకున్నారు. టెక్కలి నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తప్పనిసరిగా టిడిపి సభ్యత్వ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ-కవిటి: మండలంలోని రామయ్య పుట్టుగ ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాలం అశోక్ తన సభ్యత్వాన్ని తీసుకుని సభ్యత్వం రెన్యువల్ చేసుకుని కార్యక్రమం ప్రారంభించారు. అలాగే టిడిపి నాయకులు పొందల కృష్ణారావు, బెందాళం రమేష్, ఎస్వీ రమణ, కొర్రాయి వాసుదేవరావు, సంతోష్ కుమార్ పట్నాయక్, మాదిన రామారావు, మణి చంద్ర ప్రకాష్, సూరడ చంద్రమోహన్, ఆరంగి మధు, బాసుదేవ్ రౌలో, బార్ల చిన్నబాబు, పుల్లట రాజు, ఏ త్రివిక్రమరాజు, వజ్జ రంగారావు తదితర నాయకులు తమ సభ్యత నమోదు కార్యక్రమం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 175 నియోజక వర్గాల్లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. వాట్సాప్, టెలిగ్రామ్, ఆన్లైన్ ద్వారా టిడిపి సభ్యత్వము తీసుకోవచ్చునని, అలాగే రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు. 100 రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల రూపాయలు భీమా సౌకర్యం కల్పించేలా టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.